# చక్కనిదానవు నీవు జవరాలవు

చక్కనిదానవు నీవు జవరాలవు మక్కువ నీపై జేయక మానవచ్చునా ||పల్లవి||

కన్నుల జూచినచూపు గండు తుమ్మిదల వూపు సన్నల నవ్విన నవ్వు జాజిపువ్వు
పన్ని నీమోములో సిగ్గు వెన్నెలతేటనిగ్గు వన్నెలనీరమణుడు వలచు టేమరుదే ||చక్కని||

మలయునీపలుకులు మరునంపచిలుకులు కలికికొప్పుజారు మేఘపుదీరు
నిలువుజక్కదనము నిండుజవ్వనవనము బలిమి నాతడు నీకు భ్రమయు టేమరుదే ||చక్కని||

వాడిగోరిచెనకులు వజ్రాలమినుకులు పోడిమి నీకెమ్మోవి పొగరుగావి నేడు
శ్రీవేంకటేశుడు నిన్ను నింతలోనెకూడె నాడే యీతడు నీకు ననుపాటేమరుదే ||చక్కని||

www.telugulyrics.org